ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



## వెబ్ కాస్టింగ్ సెంటర్‌ను పరిశీలించిన ఇన్‌చార్జి కలెక్టర్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ సెంటర్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలోని సినారె కళామందిరాల్లో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుండగా, వెబ్ కాస్టింగ్ సెంటర్ ద్వారా పరిశీలించారు. సెంటర్ లోని సిబ్బందికి సూచనలు చేశారు. పరిశీలనలో కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, శ్రావణ్, ఈడీఎం శ్రీనివాస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎరువుల ఉత్పత్తికి సంపూర్ణ సహకారం

### కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రజాపక్షం/గోదావరిఖని :** నిర్దేశిత లక్ష్యం మేరకు ఎరువుల ఉత్పత్తి చేసి రాష్ట్రానికి సరఫరా చేసేందుకు అవసరమైన సంపూర్ణ సాయ సహకారాలు జిల్లా యంత్రాంగం నుంచి ఆర్.ఎఫ్.సి.ఎల్.కు అందిస్తామని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శుక్రవారం కలెక్టర్ రామగుండంలోని ఎరువుల కర్మాగారాన్ని సందర్శించారు. ప్లాంటులో సెంట్రల్ కంట్రోల్ రూమ్, ఫిల్లింగ్ టవర్, బ్యాగింగ్, లోడింగ్, డిస్పాచ్ విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత యాసంగి సీజన్‌లో తెలంగాణ రాష్ట్రానికి 2,14,223 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణి చేసినందుకు ఆర్ఎఫ్‌సిఎల్ అధికారులను అభినందించారు. రైతులకు వ్యవసాయ సీజన్‌లో సమయానుకూలంగా, తగిన పరిమాణంలో యూరియా అందుబాటులో ఉంచినందుకు సంస్థ యాజమాన్యం, సిబ్బంది చేసిన కృషిని ప్రశంసించారు. ఉత్పత్తి, రవాణా పరిస్థితులను సమీక్షించిన తర్వాత పీక్ డిమాండ్ సమయంలో రాష్ట్ర రైతులకు యూరియా నిరంతర సరఫరా జరిగేలా ప్లాంటును సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎఫ్‌సిఎల్ ఉన్నతాధికారి మాట్లాడుతూ, పూర్తి సహకారం అందిస్తామన్నారు. స్థిరమైన ఉత్పత్తి, సమయపాలిత ఎరువుల సరఫరా ద్వారా రైతు సమాజానికి మద్ధతుగా పనిచేస్తామని పునరుద్ఘాటించారు.

**'ఖని' ఆస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టర్!**

గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం తనిఖీ చేశారు. ఆస్పత్రి గ్రౌండ్ ఫ్లోర్‌లో జరుగుతున్న రిన్నోవేషన్ పనులను పరిశీలించారు. రోగులు, సహాయకులు నిలబడి వేచి చూసే అవసరం రాకుండా అదనపు కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆస్పత్రి ప్రాంగణంలో సి.సి. రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అవరణలో ఎక్కడ దుమ్ము లేవకుండా చర్యలు చేపట్టాలన్నారు. డ్రెస్ స్టోర్ నందు ఎక్కడ కూడ మందుల కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. అవసరమైన రాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట వైద్యులు రాజు, అరుణ, కృపాబాయి, టిజిఎంఐడిసి ఈ.ఈ., అధికారులు పాల్గొన్నారు.



## సిరిసిల్ల మున్సిపల్ బిఆర్‌ఎస్ కైవసం



### 39వార్డులకు గాను 27 వార్డులలో ఘనవిజయం

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల మున్సిపల్ బిఆర్ఎస్ కైవసం చేసుకుంది. 39 వార్డులకు గాను 27 వార్డులు బిఆర్‌ఎస్ అభ్యర్థులు గెలుపొంది మరొకసారి బిఆర్‌ఎస్ సిరిసిల్ల మున్సిపల్ పై జెండాను ఎగరవేసింది. సిరిసిల్ల గడ్డ కేటీఆర్ అడ్డా అని మరొకసారి నిరూపించుకున్నారు. దీనితో సిరిసిల్ల బిఆర్‌ఎస్ శ్రేణులలో సంబరాలు అంబరాన్ని అంటాయి. మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుందో అని ఆశావహ కౌన్సిలర్లు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ 6 వార్డులు,బిజెపి ఐదు వార్డులకే పరిమితమైంది. ఇండిపెండెంట్ ఒకరు గెలుపొందారు. వార్డుల వారీగా గెలుపొందిన కౌన్సిలర్లు 1వ వార్డు బూర బాలమల్లు బిఆర్‌ఎస్, 2వ వార్డ్ వేముల రాములు బిఆర్‌ఎస్, 3వ వార్డ్ జిందం కళ బిఆర్‌ఎస్, 4వ వార్డ్ లాయక్ సుల్తానా,5వ వార్డ్ దారుణం అరుణ, 6వ వార్డ్ దూడం రజని బిఆర్ ఎస్, 7వ వార్డు ఎర్రం వెంకటరాజం బిజెపి, 8వ వార్డ్ లింగంపల్లి భాగ్యలక్ష్మి బిఆర్‌ఎస్, 9వ వార్డు దొంతినేని కళ్యాణి బిఆర్‌ఎస్, 10వ వార్డు బొల్గం వైష్ణవి ఇండిపెండెంట్, 11వ వార్డు మామిడాల మహేష్ బిజెపి, 12వ వార్డు మొగిలి నాగరాజు బిఆర్‌ఎస్, 13వ వార్డు బుర్ర నారాయణ గౌడ్ బిఆర్‌ఎస్, 14వ వార్డు వెంగళ లీల కాంగ్రెస్, 15వ వార్డ్ కూర భాగ్యలక్ష్మి బిఆర్‌ఎస్, 16వ వార్డు గుడ్ల శ్రీనివాస్ బీఆర్‌ఎస్, 17వ వార్డు గుండ్లపల్లి నీరజ, 18వ వార్డు మెరుగు మంజుల బిజెపి, 19 వ వార్డు బొద్దుల శ్రీనివాస్ కాంగ్రెస్, 20వ వార్డు సాగాల హరి ప్రసాద్ బిఆర్‌ఎస్, 21వ వార్డు ఎలుక వెంకటేశం బిఆర్‌ఎస్, 22వ వార్డు లింగంపల్లి గంగరాజు కాంగ్రెస్, 23 వార్డ్ ఆడెపు చంద్రకళ కాంగ్రెస్, 24వ వార్డు బుర్ర మల్లికార్జున్ బిఆర్‌ఎస్, 25 వ వార్డు బింగి రామాంజనేయులు బిఆర్ఎస్, 26వ అవార్డు నెల్లుట్ల నరేష్ బిఆర్‌ఎస్, 27వ వార్డు కాసర్ల పద్మ బిఆర్‌ఎస్, 28వ వార్డు ఐడిచర్ల రూప బిఆర్ఎస్, 29వ అవార్డు గేన్ ట్యాల శ్యామల బిఆర్‌ఎస్, 30 వ వార్డు మంచె రేణుక బిఆర్‌ఎస్, 31 వ వార్డు పసికంటి రమ్య బిఆర్‌ఎస్, 32 వ వార్డు కూరపాటి శ్రీశైలం కాంగ్రెస్, 33వ వార్డ్ కొండ వర్షిని బిజెపి, 34 వార్డ్ దార్ల సందీప్ బిఆర్‌ఎస్, 35వ వార్డ్ బత్తుల రమేష్ బిఆర్‌ఎస్, 36 వార్డ్ కల్లూరి రేణుక బిఆర్‌ఎస్, 37వ వార్డు ఊరకొండ లక్ష్మి బిజెపి, 38 వార్డు రిక్కమల్లె రజిత బిఆర్‌ఎస్, 39 వ వార్డు ఆకుల స్వప్న బిఆర్‌ఎస్ గెలుపొందారు.

## వేములవాడ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా

### 13 స్థానాలతో కాంగ్రెస్
### కాంగ్రెస్ క్యాంపులో చేరిన ఇద్దరు ఇండిపెండెంట్ లు
### మరో బిఆర్‌ఎస్ సభ్యుడు
### 16 కు పెరిగిన కాంగ్రెస్ బలం

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగిరింది. మునిసిపల్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం పట్టణంలోని సినారె కళామందిరంలో ఓట్ల లెక్కింపు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 13 మంది అభ్యర్థులు గెలుపొందగా, భారతీయ జనతా పార్టీకి చెందిన 8 మంది అభ్యర్థులు గెలుపొందారు. భారత రాష్ట్ర సమితి ఐదుగురు అభ్యర్థులు గెలుపొందగా, ఇద్దరు ఇండిపెండెంట్ లు గెలిచారు.

**విజేతలు వీరే...** 1వ వార్డులో సంగ హన్మవ్వ కాంగ్రెస్, 2 వ వార్డులో ఏనుగు జ్యోతి బిఆర్‌ఎస్, 3 వ వార్డులో గుడిసే సంతోష కాంగ్రెస్, 4 వ వార్డు తోట రాజు కాంగ్రెస్, 5 వ వార్డులో వాసల లావణ్య బి ఆర్‌ఎస్, 6 వ వార్డులో కాసా శ్రీనివాస్ కాంగ్రెస్, 7 వ వార్డులో ఏలా శ్రీనివాస్ స్వతంత్ర, 8 వ వార్డులో మైలారం శ్రీనివాసు బీజేపి, 9 వ వార్డులో రామతీర్థపు మాధవి బి ఆర్ ఎస్, 10 వ వార్డు సిరిగిరి సంగీత కాంగ్రెస్, 11 వ వార్డు వెంగళ అనిత బిఆర్‌ఎస్, 12 వ వార్డు రామతీర్థపు కృష్ణవేణి కాంగ్రెస్, 13 వ వార్డు మూడపెల్లి నీలమ్మ కాంగ్రెస్, 14 వ వార్డు తూము మధు కాంగ్రెస్, 15 వ వార్డు పుల్కం రాజు కాంగ్రెస్, 16 వ వార్డు వంగల శ్రీనివాస్ బీజేపీ, 17 వ వార్డు కొండ్లెపు చిన్న ముత్యం బిజెపి, 18 వ వార్డు కొండా శేఖర్ కాంగ్రెస్, 19 వ వార్డు కుమ్మరి శిరీష స్వతంత్ర, 20 వ వార్డు కుమ్మరి శంకర్ బీజేపీ, 21 వ వార్డు నరాల శేఖర్ బిఆర్ ఎస్, 22 వ వార్డు ఇప్ప పూల మమత కాంగ్రెస్, 23 వ వార్డులో బోనాల సాగరిక బీజేపీ, 24 వ వార్డు అన్నారం శ్రీనివాస్ కాంగ్రెస్, 25 వ వార్డు కొక్కుల బాలకృష్ణ (రాజు) కాంగ్రెస్, 26 వ వార్డు మామిండ్ల అమర్శ బిజెపి, 27 వ వార్డు రెగ్యులర్ రేణుక బీజేపీ, 28 వ వార్డు హిమబిందు ప్రతాప బీజేపీ గెలుపొందారు.



# జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**సాధారణ ఎన్నికలలో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీలో 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించగా గెలుపొందిన అభ్యర్థులు 1వ వార్డు నుండి పోలు ది( బిఆర్ఎస్) గెలుపొందగా 2 పోల్నేని శిల్ప (బీఆరెఎస్) 3 కొలగాని రాజకుమారి (బీజేపీ) 4 పోలీనేని అజయ్ రావ్ (బిఅరెస్)5 యాట్ల సునీత (కాంగ్రెస్) 6 శ్రీపతి స్వర్ణలత (కాంగ్రెస్)7 ఫిరోజ్ ఇండిపెండెంట్,8 కొలుకూరి సురేష్ (బి ఆర్ ఎస్), 9 రాము (బీఆర్ఎస్) 10 తూర్పాటి చందన (బిజెపి)11 పొనగంటి విష్ణువర్ధన్ (కాంగ్రెస్ )12 చుంచు రమాదేవి (బిఆర్ఎస్) 13 ఎగిత సునీత (కాంగ్రెస్) 14 మైస శిరీష (బిఆర్ఎస్)15పాతకాల మౌనిక (కాంగ్రెస్) 16 కొలుగురి సూరంజన్ (బి ఆర్ ఎస్)17బత్తుల లక్ష్మయ్య 18 కుతాడి తిరుపతి (కాంగ్రెస్),19 ముంతాజ్ అలీ మహ్మద్ (బీఆరెస్), 20 గుర్రం కావ్య (బీజేపీ)21చింతల శ్రీనివాస్ (బీఆరెస్)22 మంద రాధ (బీఆరెస్), మొలుగు దిలీప్ కుమార్ (స్వతంత్ర అభ్యర్థి), 24 మొలుగు ప్రణీత స్వతంత్ర అభ్యర్థి, 25 బచ్చు మాధవి (బి ఆర్ ఎస్)26 దొడ్డి కోమల (కాంగ్రెస్) 27 శీలం శ్రీనివాస్ (బీజేపీ) 28 ఒగ్గు రమేష్ (కాంగ్రెస్) 29 మాచర్ల రాజు (కాంగ్రెస్), 30 చందా రాజు (కాంగ్రెస్) కౌన్సిలర్లగా గెలుపొందారు. పార్టీల పరంగా బిఆర్ఎస్ 12, కాంగ్రెస్ 10,బిజెపి 4, స్వ తంత్ర అభ్యర్థులు 3,ఏ ఐ ఎఫ్ బి 1, వచ్చినట్లు తెలిపారు.

## నూతనంగా నిర్మించే భవనాలు మహిళలకు ఎంతో ఉపయోగం



**ప్రజాపక్షం/మల్లాపూర్:** మండలంలోని నడికూడా గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించే గ్రామ మహిళ సమైక్య భవనానికి సర్పంచ్ తూర్పు సమత రాజన్న శుక్రవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. గ్రామంలోని మహిళల సౌకర్యార్థం సమావేశాలు నిర్వహించుకునేందుకు 10 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో భవనం నిర్మించడం సంతోషదాయకమని త్వరతరిగతన భవనం నిర్మాణం చేసి గ్రామంలోని మహిళలకు అందుబాటులోకి తీసుకొస్తామని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకాంత్ ఐకెపి ఏపిఎం విమోచన, పంచాయతీ కార్యదర్శి సంతోషిని, ఐకెపి సిసి లక్ష్మణ్, గ్రామ నాయకులు, మహిళా సంఘాల సభ్యురాళ్ళు, తదితరులు ఉన్నారు.

## భారతీయ కిసాన్ సంఘ్ కార్యక్రమాలకు ఆహ్వానం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ఈనెల 26 27 28 తేదీలలో హైదరాబాద్ లో జరిగే భారతీయ కిసాన్ సాంగ్ కార్యక్రమాలకు హాజరు కావాలని కోరుతూ కిసాన్ సంఘ్ నాయకులు రైతులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం గుండంపల్లి గ్రామంలో రైతుల కలిసి ఆహ్వాన పత్రికలను అందజేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాసారపు భూమారెడ్డి, జిల్లా కార్యదర్శి ఇప్ప రాజేందర్రెడ్డి, మండల కార్యదర్శి భాస్కర్ మల్లారపు వేణు, ధన రేకుల గంగ ,మల్లయ్య,తదితరులు ఉన్నారు.

## రబి సాగు పంటల వివరాల నమోదు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్ష కొండ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో రబి పంటల సాగు వివరాలను శుక్రవారం ఏఈఓ సాయి కృప ఆన్లైన్లో నమోదు చేశారు.ఈ సందర్భంగా ఏ ఈ ఓ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రైతులను కలిసి వరి, మొక్కజొన్న సాగు వివరాలను సేకరించి రైతులు పండించిన పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ఈ నమోదు ప్రక్రియను చేపట్టినట్లు ఏ ఈ ఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఫోన్ కంటి చిన్న వెంకట్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## పారమిత వరల్డ్ స్కూల్‌లో అట్టహాసంగా 'మెరాకి' వేడుకలు



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్ జిల్లా అల్గునూరులోని పారమిత వరల్డ్ స్కూల్ ఆవరణలో మెరాకి పేరుతో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు అత్యంత కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను మంత్రముగ్దులను చేశాయి. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా విద్యార్థులు చేసిన బోనాల నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రకృతిని కాపాడుకోవాలనే సందేశంతో కూడిన ప్రదర్శనలు, వీరోచిత గాధలతో సాగిన దేశభక్తి నృత్యాలు, మన సాంప్రదాయాన్ని చాటిచెప్పే శాస్త్రీయ నృత్యాలు సభికుల కరతాళ ధ్వనుల మధ్య ఉత్సాహంగా సాగాయి. విధ్యార్థులు పాడిన మధురమైన పాటలు అలరించగా ప్రతి విధ్యార్థి ఎంతో ఆత్మవిశ్వాసంతో వేదికపై తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి అందరినీ ఆశ్చర్యపరిచారు. విద్యార్థుల కేరింతలు, రంగురంగుల విద్యుత్ కాంతుల మధ్య అల్గునూరు పారమిత పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ సంధర్భంగా చైర్మన్ ప్రసాద రావు మాట్లాడుతూ విద్యార్థులు తాము చేసే ప్రతి పనిని మనసు పెట్టి, ఆత్మవిశ్వాసంతో చేసినప్పుడే అద్భుతమైన ఫలితాలు సాధించగలరని, ఆ స్ఫూర్తినే మెరాకి ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. వేడుకల్లో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, వియుయం ప్రసాద్, రష్మిత, అనూకర్ రావు, రాకేష్, ప్రాచి, వినోద్‌రావు, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిందితుడికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని సీరియల్ నెంబర్.118/2020, ఎస్ సి నెంబర్.25/2020 కేసులో,ఎన్‌డీపీఎస్ చట్టం సెక్షన్ 8(సి) ఆర్/డబ్ల్యూ 20(బీ)(ii)(బీ) కింద నమోదు చేసిన కేసులో నిందితుడు మాలోత్ మణికాంత్ (తండ్రి: జగన్ నాయక్,వయస్సు:27 సంవత్సరాలు,కులం: లంబాడా,నివాసం: సెంటెనరీ కాలనీ, పెద్దపల్లి జిల్లాకు పెద్దపల్లి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు గౌరవ న్యాయమూర్తి శ్రీమతి కె. సునీత 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.వివరాల్లోకి వెళితే0310 2020 తేదీన ఉదయం 09:15 గంటలకు అందిన నమ్మదగిన సమాచారంపై పోలీసు అధికారులు పీసీలు 749 మరియు 1163లతో కలిసి పన్నూర్ గ్రామ పరిసర ప్రాంతంలోని జేఎన్‌టీయూఐ కళాశాల వద్ద ఉదయం 09:30 గంటలకు తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అక్కడ అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో డ్రై గంజాయి లభించింది. విచారణలో అతడు మాలోత్ మణికాంత్ తండ్రి: జగన్ నాయక్, వయస్సు: 22 సంవత్సరాలు,కులం: లంబాడా,వృత్తి: డ్రైవర్,నివాసం: ఎస్ టి2 1565, సెంటెనరీ కాలనీ,పన్నూర్ గ్రామంగా గుర్తించారు.నిందితుడు గత ఒక సంవత్సరం కాలంగా తెలియని వ్యక్తుల నుంచి తెలియని ప్రదేశాల్లో డ్రై గంజాయి కొనుగోలు చేసి,అవసరమైన వారికి విక్రయిస్తున్నట్లు తెలిపాడు.అలాగే 1500 గ్రాములు డ్రై గంజాయిని ఆదిలాబాద్ ప్రాంతం నుంచి కొనుగోలు చేసి విక్రయించేందుకు తీసుకొచ్చినట్లు వెల్లడించాడు.ఈ ఘటనపై ఎన్‌డీపీఎస్ చట్టం సెక్షన్ 8(సి) ఆర్/డబ్ల్యూ20(బీ)(ii)(బీ) ప్రకారం కేసు అప్పటి ఎస్ ఐ ఏ. మహేందర్ – ఎస్ఐ ఆఫ్ పోలీస్, ఏ. మహేందర్ – సీఐ ఆఫ్ పోలీస్ (ప్రస్తుతం పోలీస్ కంట్రోల్ రూమ్, వరంగల్ కమిషనరేట్), జి. సతీష్ – సీఐ ఆఫ్ పోలీస్ నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కు తరలించారు.ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ దొంకెన రవి వాదనలు వినిపించగా,లైజన్ అధికారిగా పి. కోటేశ్వరరావు ,హెడ్ కానిస్టేబుల్2465, సీడీవోగా ఎస్.కే. షహాబాజ్ పీసీ4340 లు మంథని సర్కిల్ సెషన్స్ కోర్టులో సాక్ష్యాధారాలు సమర్పించారు.నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా కృషి చేసిన పోలీస్ ప్రాసిక్యూషన్ సిబ్బందిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

## ఈ విజయం ప్రజలదే!: ఎమ్మెల్యే మక్కన్‌సింగ్



**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లాలోని మూడు మున్సిపాలిటిలు, రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఈ విజయం ప్రజలదేనని రామగుండం ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఠాకూర్ మక్కన్‌సింగ్ అన్నారు. శుక్రవారం రాత్రి గోదావరిఖనిలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం పట్ల పార్టీ శ్రేణులు, మద్ధతుదారులు, అభిమానులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అభ్యర్థుల గెలుపుకు తీవ్రంగా కృషి చేసిన ఎమ్మెల్యేను వారు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజా పాలనకు ప్రజలు పట్టం కట్టారన్నారు. గత రెండేళ్లుగా చేస్తున్న అభివృద్ధిని చూసి ఎన్నికల్లో అత్యధికంగా కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు గెలిపించారన్నారు. రాష్ట్ర పరిశ్రమలు, ఐ.టి.శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సారథ్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు, తాను ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందేందుకు కృషి చేసినట్లు తెలిపారు. రానున్న మూడేళ్ల కాలంలో మరింత అభివృద్ధి చేపడ్తామని, ప్రజల కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం తీరుస్తుందని అన్నారు. ఇంతకాలం తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం, పాలకులపై బురద చల్లిన ప్రతిపక్షాలకు బల్దియా ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని, ఇకనైన వారు తమ తీరును మార్చుకొని ప్రజల తీర్పును అంగీకరించాలని ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ అన్నారు.

## ఐదవ వార్డులో గుజ్జుల కుమార్ గెలుపు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గుజ్జుల కుమార్ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. బిఆర్ఎస్ అభ్యర్థి పెంచాలా శ్రీధర్ పై 359 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా గుజ్జుల కుమార్ మాట్లాడుతూ తన విజయం కోసం అహర్నిశలు కృషిచేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరామరావుకు, ఐదో వార్డు కుటుంబ సభ్యులకు, తన శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. తనపై నమ్మకముంచి గెలిపించినందుకు ఐదో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని, ఐదో వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని తెలిపారు.

## అభివృద్ధే లక్ష్యంగా వీర్నపల్లి గ్రామసభ



**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ అవరణలో శుక్రవారం సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించిన సర్పంచ్ గ్రామంలో పారిశుధ్యం మెరుగుపరచడం, వేసవి కాలంలో నీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు, కోతుల బెడత నివారణకై ప్రజలందరి సహకారంతో నియంత్రణ చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే కార్యక్రమానికి హాజరైన స్థానిక ఎస్ఐ వేముల లక్ష్మణ్, బ్యాంకు మేనేజర్ సైబర్ నేరాలపై, బ్యాంకులకు సంబంధించిన పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ శ్రీహరి, ఎపిఎం దేవరాజు, ఉపసర్పంచ్ జక్కుల నరేష్, వార్డు సభ్యులు సురేష్, రోజా, లావణ్య, నవనీత, భగవంతం, పద్మయ్య, దేవలక్ష్మి, సంజీవ్, గోరెమియా, గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్థిక భద్రత ప్రజల హక్కు..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఆర్‌బిఐ ఆదేశాల మేరకు అర్థిక అవగాహనర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలోని కొత్తబస్టాండ్ మీదుగా పాతబస్టాండ్ పురవీధుల గుండా మండల ప్రజాపరిషత్ అధికారి కార్యాలయం వరకు చేరుకున్నారు. ఇందులో అన్ని బ్యాంకుల సిబ్బంది ఎస్ఎస్పీ మెంబర్స్, విద్యార్థులు, రైతులు భాగస్వాములై స్లోగన్స్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మొబైల్ ఫోన్లలో ఓటిపిలు వస్తే అపరిచితులకు షేర్ చేయవద్దని సూచించారు. ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్‌రెడ్డి, ఎల్‌డిఎం మల్లికార్జున్‌రావు, బ్యాంక్ సిబ్బంది ర్యాలీలో ఉన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సర విద్యార్థులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అంతకుముందు పాఠశాల ప్రిన్సిపాల్ భూమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీడ్కోలు కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు. ప్రతి విద్యార్థి బాగా చదివి బోధించిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్: కలెక్టర్

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు కౌంటింగ్ సజావుగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల,రామగుండం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని3 మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరుగుతుందని అన్నారు. ప్రతి డివిజన్ సంబంధించి ఒక కేటాయించి కౌంటింగ్ సజావుగా జరుగుతుందని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తిస్థాయిలో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో నిబంధనలు ప్రకారం కౌంటింగ్ సజావుగా జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్వో లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఇలా




**ప్రజాపక్షం/రాయికల్ :** రెండో విడత మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం ఫలితాలు విడుదలయ్యాయి. 1వ వార్డులో తోపారపు ప్రశాంతి (బీ జేపీ ), 2వ వార్డులో కట్కం రవి ( బి ఆర్ ఎస్ ), 3వ వార్డులో బుక్య రాకేష్ నాయక్ ( కాంగ్రెస్ ), 4వ వార్డులో తురగ సౌజన్య( బిఆర్ఎస్), 5వ వార్డులో కునారపు మానస( బిజెపి), 6వ వార్డులో వేముల మౌనిక( బిజెపి), 7వ వార్డులో ఎలిగేటి లతిక (బి ఆర్ ఎస్ ), 8 వ వార్డులో పల్లి కొండ గంగాధర్ ( కాంగ్రెస్), 9వ వార్డులో బత్తిని మహేశ్వరి ( స్వతంత్ర), 10 వ వార్డులో మచ్చ గంగ లక్ష్మి ( కాంగ్రెస్), 11వ వార్డులో పుర్రె శ్రీధర్ ( బిజెపి)మరియు 12వ వార్డులో కల్లెడ ధర్మపురి ( బిజెపి) లు గెలుపొందారు.

ఇందులో బిజెపి( 5), బి ఆర్ఎస్ (3), కాంగ్రెస్(3)మరియు స్వతంత్ర అభ్యర్థి(1) సీట్లు సాధించారు. గెలుపొందిన వారికి ప్రజా ప్రతినిధులు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. మన రాయికల్ పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడపాలని గెలిచిన నాయకులను ప్రజలు కోరుతున్నారు.

## బల్దియా పీఠంపై హస్తం హవా



**ప్రజాపక్షం /కోరుట్ల:** కోరుట్ల మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. మొత్తం 33 వార్డులకు గాను ఏకంగా కాంగ్రెస్ పార్టీ 18 వార్డులను గెలుచుకొని కోరుట్ల మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది. ఈ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు ముందు కోరుట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బిజెపి ఎంపీ అరవింద్ హవా నిలువలేకపోయాయి. ప్రధాన పోటీదారులుగా భావించిన బిజెపి,బిఆర్ఎస్ ఈ ఎన్నికల్లో చతికిలపడ్డాయి.కాంగ్రెస్ ముందంజ ద్వితీయ స్థానంలో బి ఆర్ ఎస్,తృతీయ స్థానంలో బిజెపి, ఒక వార్డులో స్వతంత్ర అభ్యర్థి గెలుపు. **పార్టీల వారీగా ఫలితాల సరళి ఇలా...:** జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ మొత్తం వార్డులు 33.1 వ వార్డు జల మాధవి (బిఆర్ఎస్)2 వ వార్డు హుమేర కౌసర్ (కాంగ్రెస్)3వ వార్డు మోర్తాడ్ లక్ష్మి నారాయణ (కాంగ్రెస్)4 వ వార్డు తెడ్డు శ్రీజ (కాంగ్రెస్)5 వ వార్డు సోరుపక రమాదేవి (బీజేపీ)6 వవార్డు మేడిపల్లి శిరీష (కాంగ్రెస్) 7 వ వార్డు గుగ్లవత్ శ్రీకాంత్ (బీజేపీ)8 వ వార్డు తోట గంగాధర్ (కాంగ్రెస్)9 వ వార్డు ఎడ్ల జలజ( కాంగ్రెస్) 10 వార్డు దాసరి సునీత (కాంగ్రెస్)11 వార్డు కస్తూరి లక్ష్మీనారాయణ (బిజెపి)12 వ వార్డు గడ్డమీది పవన్(కాంగ్రెస్)13 వ వార్డు తిరుమల వసంత (కాంగ్రెస్)14 వ వార్డు రేంజర్ల కళ్యాణి (కాంగ్రెస్)15 వ వార్డు హఫీజ్ (బిఆర్ఎస్)16 వార్డు పొట్ట సురేందర్ (బిఆర్ఎస్)17 వ వార్డు సోగ్రబీ (కాంగ్రెస్)18 వ వార్డు అబ్దుల్ రహీం (కాంగ్రెస్)19 మహ్మద్ మోషిన్ (బిఆర్ఎస్)20 చిట్యాల లక్ష్మీనారాయణ (కాంగ్రెస్)21వవార్డుసనా సుల్తానా (ఇండిపెండెంట్)22 వ వార్డు శిరీష (బిఆర్ఎస్)23 వ వార్డు పుప్పాల ఉమాదేవి(కాంగ్రెస్)24 వ వార్డు శీలం జయలక్ష్మీ (కాంగ్రెస్)25 వ వార్డు కాలాల రాధ (బీజేపీ)26 వ వార్డు అన్నం లావణ్య (కాంగ్రెస్)27 వ వార్డు తిరుమల వాసు (బీజేపీ)28 వ వార్డు కొక్కెర వెంకటేష్ (బిఆర్ఎస్)29 వ వార్డు యాటం పద్మ (కాంగ్రెస్)30 వ వార్డు షాహిద్ (కాంగ్రెస్)31 వ వార్డు ఏలుగురి శ్వేత (బిఆర్ఎస్)32 వ వార్డు వసీ ఉర్ రెహమాన్ (బిఆర్ఎస్)33 వ వార్డు రుద్ర సుజాత (బీజేపీ)కాంగ్రెస్ గెలుపొందినవీ 18.బిఆర్ఎస్ గెలుపొందినవీ 08.బీజేపీ గెలుపొందినవీ 06.ఇండిపెండెంట్ 01.

## చైర్ పర్సన్ పదవీని జెండా మోసిన కాంగ్రెస్ వ్యక్తులకే ఇవ్వాలి



**ప్రజాపక్షం/జగిత్యాల:** చైర్ పర్సన్ పదవీని జెండా మోసిన నిజమైన కాంగ్రెస్ వ్యక్తులకే ఇచ్చేలా కాంగ్రెస్ అధిస్థానం ప్రత్యేక శ్రద్ధ వహించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇంధిరా భవన్‌లో శుక్రవారం జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు స్వేచ్ఛను కలిపించాలని అధిస్టానాన్ని కోరారు. కురు సామ్రాజ్య పతనానికి శకుని పోషించిన పాత్ర మాదిరి జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ పతనానికి సంజయ్ కుమార్ కారణం అయ్యారని మండిపడ్డారు. రాయికల్‌లో ఎమ్మెల్యే బలపరిచిన ఎనిమిది స్థానాల్లో అభ్యర్థులు కేవలం ఒక స్థానం మాత్రమే విజయం సాధించారన్నారు. మేము మూడు స్థానాల్లో పోటీ చేస్తే రెండు స్థానాల్లో విజయం సాధించామన్నారు. కాంగ్రెస్ పార్టీని వదిలే ఆలోచన లేదని పార్టీ జెండా మోసిన వారిని గుర్తించి చైర్ పర్సన్ పదవులు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు జున్ను రాజేందర్, పుప్పాల అశోక్, గోపి, రాజశేఖర్, రాజేందర్ ఉన్నారు.

## ఆర్థిక భరోసా దేవుడెరుగు పరామర్శ కైనా నోచుకోలేరా

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** వ్యవసాయ పనులకు కూలీలుగా వెళ్లి ట్రాక్టర్ ప్రమాద రూపంలో మృత్యువాత పడిన కుటుంబాలకు నేతల పరామర్శలు కరువయ్యాయి. ఒకే ప్రమాదంలో ముగ్గురు మహిళా కూలీలు ఓ 13 ఏళ్ల బాలిక మరణించిన ఘటన జిల్లా ప్రజలను ఎంతగానో కలచివేసిన నేతలు మాత్రం ఏ ఒక్కరి ఇంటికి వెళ్లి పరామర్శించిన దాఖలాలే లేకపోవడంతో ఆర్థిక భరోసా దేవుడెరుగు పరామర్శ కైనా మేము నోచుకోలేమా అంటూ ఆవేదనను వెలిబుచుతున్నారు. కన్న తల్లులను కోల్పోయిన బాధ, కనిపెంచిన కూతుర్ని కోల్పోయినా బాధలో పుట్టెడు దుఃఖంలో ఉన్న మధ్యతరగతి కుటుంబాలను ఓదార్చి పరామర్శించి అండగా నిలవాల్సిన నాయకులే నియోజవర్గంలో కరువయ్యారా,లేక సాధారణ కుటుంబాల్లో పుట్టడమే పాపమా అంటూ ప్రజలు బాహాటంగానే మాట్లాడుకుంటున్నారు.

## ఘనంగా సరోజినీ నాయుడు జయంతి



**ప్రజాపక్షం/రాయికల్:**రాయికల్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస పోస్టర్ మేకింగ్ క్విజ్ పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ శ్రీమతి సరోజినీ నాయుడు మనకు స్వాతంత్రం రావడానికి పోరాటం చేసిన గొప్ప మహిళ అని అన్నారు జాతివేరని దేశం వేరని నువ్వు వేరని విడిగా ఉండకు నీకు జరిగితే దేశానికి జరిగినట్టే దేశం అనుభవించే బానిసత్వం నీవు అనుభవించవలసినదే అంటూ దేశమంతా తిరిగి దేశభక్తి నూరిపోసిన గొప్ప మహిళా అని అన్నారు. ఈమె మంచి రచనలు కూడా చేసింది ఈమెకు కవిగా సాహిత్య కృషికి గాంధీజీ నైటింగేల్ ఆఫ్ ఇండియా గా గుర్తింపు పొందినది ఆంగ్లంపై మక్కువ ఎక్కువగా ఉండడం వల్ల భారతీయ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా తన ఆంగ్ల భాష ద్వారా వ్యాపింపజేసింది ఈరోజు ఆమె జన్మదిన పురస్కరించుకుని దేశమంతా ఆంగ్లభాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల భాష ఉపాధ్యాయులైన మండలోజు రవీందర్ సామల్ల గంగాధర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్, సత్యనారాయణ,గంగా జమున,అలీ, రాజా, తిరుమల,వనిత, పద్మజ, నాగరాజు, శ్రీకాంత్మరియు ,యాస్మిన్ ,ఫాతిమా ,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపుపై నాయకుల సంబరాలు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో జిల్లా వ్యాప్తంగా బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుపు పై మండల బిజెపి శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని భరతమాతకుడల వద్ద టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకొని నినాదాలు చేశారు. మెట్పల్లి కోరుట్ల రాయికల్ ఫలితాల్లో బిజెపి ముందంజలో ఉండడం ఎంతో సంతోషదాయకమని మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో బిజెపి శ్రేణుల్లో రెట్టింపు ఉత్సాహం చేకూరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి , మండల ఉపాధ్యక్షుడు లవంగ శివ, మండల మహిళా అధ్యక్షురాలు సత్తమ్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు ముష్కరి రాజ్ కుమార్, నాయకులు గంగారాజం, మనోజ్, జలపతి, శేఖర్, బిజెపి నాయకులు ,కార్యకర్తలు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం తక్కళ్ళపెల్లి సబ్ స్టేషన్ లో నెలవారి మరమ్మత్తులు జరుగుతున్నందున శనివారం విద్యుత్ సరఫరా మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిలిపివేయనున్నట్లు మల్యాల ట్రాన్స్కోఏ ఈ దయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు.దీని వలన మల్యాల, తక్కళ్ళపెల్లి సబ్ స్టేషన్‌ల పరిధి లోని మల్యాల, ముత్యంపేట, రాజారాం, మల్యాల క్రాస్ రోడ్ ,తక్కలపల్లి,మ్యాడంపెల్లి మానాల గ్రామాల గృహ వినియోగదారులకు వ్యవసాయబావులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏ ఈ వివరించారు, కావున వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

## హ్యాట్రిక్ కొట్టిన 7వ వార్డు కౌన్సిలర్




**ప్రజాపక్షం/రాయికల్ :** శుక్రవారం వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో ఏడవ వార్డు కౌన్సిలర్ ఎలిగేటి లతిక అనిల్ భారీ మెజారిటీతో విజయం సాధించారు.దీంతో హ్యాట్రిక్ విజయం సొంతమైంది.గ్రామపంచాయతీ గా ఉన్నప్పుడు ఎలిగేటి అనిల్ మొదటిసారిగా వార్డు మెంబర్ గా గెలుపొందాడు. అలాగే మున్సిపల్ ఏర్పడిన తర్వాత ఎలిగేటి లతిక అనిల్ బి ఆర్ ఎస్ తరుపున వరుసగా రెండోసారి హ్యాట్రిక్ విజయం సాధించారు.మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు కాంగ్రెస్ పార్టీ , బిజెపి పార్టీ నుండి సామల్ల రాజేశం, స్వతంత్ర అభ్యర్థి కోన రాజు లు గా మున్సిపల్ ఎన్నికల్లో బరిలో ఉన్నారు. ఇందులో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన అభ్యర్థి మోర హనుమాన్లు పై 452 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. ఏడో వార్డు ఓటర్లకు మరియు గెలుపుకు సహకరించిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మరోసారి కౌన్సిలర్ గా గెలుపొందినందుకు వార్డులో ఉన్న ప్రతి సమస్యను తీరుస్తానని మన వార్డును అభివృద్ధితో రాయికల్ పట్టణంలోనే ముందంజలో నిలబెడతానని అన్నారు.

## రాయికల్ మున్సిపల్‌లో వికసించిన కమలం

**ప్రజాపక్షం/రాయికల్ :** రెండో విడత మున్సిపల్ ఎన్నికల్లో విడుదలైన ఫలితాల్లో కమలం పువ్వు వికసించింది. 12 వార్డుల్లో 5 వార్డులు గెలుపొందారు. 1వ వార్డులో తోపారపు ప్రశాంతి (బీజేపీ ), 5వ వార్డులో కునారపు మానస( బిజెపి), 6వ వార్డులో వేముల మౌనిక( బిజెపి), 11వ వార్డులో పుర్రె శ్రీధర్ ( బిజెపి), 12వ వార్డులో కల్లెడ ధర్మపురి (బిజెపి) లు గెలుపొందారు.

## సింగరేణి క్లాసిక్ బాడీబిల్డింగ్ విజేత లక్షణ్



ప్రజాపక్షం / తిర్యాణి : తిర్యాణి మండలానికి చెందిన యువ క్రీడాకారుడు లక్షణ్ సింగరేణి క్లాసిక్ బాడీబిల్డింగ్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించి అద్భుత ప్రతిభ కనబరిచారు. ఇటీవల నిర్వహించిన పోటీల్లో తన శరీర దారుఢ్యం, ప్రదర్శన శైలితో న్యాయనిర్ణేతలను ఆకట్టుకొని విజేతగా నిలిచారు. కఠిన సాధన, క్రమశిక్షణతో ఇతర పోటీదారులను వెనక్కి నెట్టి ట్రోఫీ, మెడల్ అందుకున్నారు. ఈ విజయం తిర్యాణి మండలానికి గర్వకారణంగా నిలిచింది. తన విజయానికి గురువులు, జిమ్ ట్రైనర్, కుటుంబ సభ్యుల ప్రోత్సాహమే కారణమని లక్షణ్ ఈ సందర్భంగా తెలిపారు. ప్రతిరోజూ గంటల తరబడి సాధన చేయడంతో పాటు ఆహార నియమాలను కచ్చితంగా పాటించానని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. లక్షణ్ సాధించిన విజయం పట్ల స్థానిక ప్రజా ప్రతినిధులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. యువత క్రీడల్లో రాణించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

## ఆంగ్ల భాషలో డాక్టరేట్ సాధించిన రైతు బిడ్డ తిరుపతి పటేల్

### చింతల మానేపల్లి ప్రాంతం నుంచి తొలి వ్యక్తిగా గుర్తింపు

ప్రజాపక్షం/చింతలమానేపల్లి : విద్య అనే వెలుగుతో ఏ అంధకారాన్నైనా తొలగించవచ్చని డాక్టర్ తిరుపతి పటేల్ సాయిరే నిరూపించారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలానికి చెందిన ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఆంగ్ల విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. మారుమూల గిరిజన గ్రామంలోని మధ్యతరగతి రైతు కుటుంబంలో సాయిరే నాగేష్ పటేల్, లక్ష్మి దంపతులకు జన్మించిన తిరుపతి పటేల్, ఈ ప్రాంతం నుంచి ఇంగ్లీష్ భాషలో డాక్టరేట్ సాధించిన తొలి వ్యక్తిగా నిలిచారు. చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయినప్పటికీ అనాథాశ్రమంలో ఉంటూ పట్టుదలతో చదువు కొనసాగించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ బి. అశోక్ పర్యవేక్షణలో గ్రామీణ ప్రాంత ఇంజనీరింగ్ విద్యార్థుల ఉపాధి అవకాశాల కోసం ఐసిటి ద్వారా ఆంగ్ల భాషా నైపుణ్యాల అభివృద్ధి అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి ఈ పట్టా అందుకున్నారు. గతంలో మలిదశ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా కీలక పాత్ర పోషించిన ఆయన, ప్రస్తుతం ఉస్మానియా లా కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు. తాను ఎదుర్కొన్న కష్టాలను మరెవరూ పడకూడదనే లక్ష్యంతో ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా వేలాది మంది విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ ఇస్తున్నట్లు తిరుపతి పటేల్ తెలిపారు. అనాథలు, బడుగు బలహీన వర్గాల పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఆయనను జిల్లా ప్రజలు అభినందిస్తున్నారు.

## కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో పోటాపోటీ ఫలితాలు

### బిఆర్ఎస్ 11, కాంగ్రెస్ 9, బిజెపి 5 స్థానాల్లో గెలుపు




ప్రజాపక్షం/కాగజ్ నగర్ : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ లభించలేదు. శుక్రవారం స్థానిక డివివి పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన ఓట్ల లెక్కింపులో ప్రధాన పార్టీల మధ్య హోరాహోరీ పోరు సాగింది. మొత్తం 30 వార్డులకు గాను బిఆర్ఎస్ 11 వార్డులను గెలుచుకోగా, కాంగ్రెస్ పార్టీ 9 స్థానాలను కైవసం చేసుకుంది. బిజెపి 5 వార్డుల్లో విజయం సాధించగా, ఎంఐఎం ఒక వార్డును దక్కించుకుంది. నలుగురు స్వతంత్ర అభ్యర్థులు విజేతలుగా నిలిచారు.ఎన్నికల ఫలితాల్లో ఏ ఒక్క పార్టీకి మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరికి దక్కుతుందనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. స్వతంత్ర అభ్యర్థులు మద్దతు ఇచ్చే పార్టీకే పీఠం దక్కే అవకాశం ఉండటంతో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. కౌంటింగ్ కేంద్రం వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. అభ్యర్థులు, వారి ఏజెంట్లు ఫలితాల సరళిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఎన్నికల అధికారులు, పోలీసు సిబ్బంది, వివిధ పార్టీల అభ్యర్థులు ఈ ప్రక్రియలో పాల్గొన్నారు.

## లక్షెట్టిపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

### 15 వార్డులకు గానూ 11 స్థానాల్లో విజయం



ప్రజాపక్షం/లక్షెట్టిపేట : లక్షెట్టిపేట మున్సిపాలిటీ రెండో సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి పురపీఠాన్ని దక్కించుకుంది. మొత్తం 15 వార్డులకు జరిగిన ఎన్నికల్లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 11 స్థానాలను గెలుచుకొని తన ఆధిక్యాన్ని చాటుకుంది. బిఆర్ఎస్ 3 సీట్లకే పరిమితం కాగా, బిజెపి ఒక స్థానంలో విజయం సాధించి బోణీ కొట్టింది. వార్డుల వారీగా విజేతల వివరాలు ఇలా ఉన్నాయి.. 1వ వార్డులో బుద్దే సిద్ధార్థ (బిజెపి), 2వ వార్డులో దొంత అంజలి (కాంగ్రెస్), 3వ వార్డులో పెట్టెం తిరుపతి (బిఆర్ఎస్), 4వ వార్డులో మోత్కూరి రాజేశ్వరి (కాంగ్రెస్), 5వ వార్డులో సినిగారపు చిన్నయ్య (కాంగ్రెస్), 6వ వార్డులో తోట సువర్ణ (కాంగ్రెస్), 7వ వార్డులో బోడ రాజేంద్రప్రసాద్ (కాంగ్రెస్), 8వ వార్డులో ఎగ్గాడి యమున (బిఆర్ఎస్), 9వ వార్డులో ఒడ్డెపెల్లి రాజలింగు (కాంగ్రెస్), 10వ వార్డులో పెండం పద్మ (కాంగ్రెస్), 11వ వార్డులో సురారం చంద్రమౌళి (కాంగ్రెస్), 12వ వార్డులో పర్వీన్ సుల్తాన్ (కాంగ్రెస్), 13వ వార్డులో బిరుదుల సత్యనారాయణ (కాంగ్రెస్), 14వ వార్డులో మైలారపు సుధాకర్ (బిఆర్ఎస్), 15వ వార్డులో గోప సుజాత (కాంగ్రెస్) విజయం సాధించారు. మెజార్టీ వార్డులను కైవసం చేసుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి.

## పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవ్వద్దు

### వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ



ప్రజాపక్షం/జన్నారం : పదో తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికి గురికాకుండా సానుకూల దృక్పథంతో సిద్ధం కావాలని జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ సూచించారు. తపాలాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆమె విద్యార్థులకు స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన కల్పించారు. పరీక్షలకు వెళ్లే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒత్తిడిని అధిగమించే మార్గాలను వివరించారు. సరైన నిద్ర, పోషకాహారం తీసుకోవడంతో పాటు యోగా, ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతతను పొందవచ్చని డాక్టర్ ఉమాశ్రీ తెలిపారు. ఫలితాలు ఎలా ఉన్నా ధైర్యంగా ముందుకు సాగాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం పాఠశాల మధ్యాహ్న భోజన వంటశాల పరిసరాలను పరిశీలించి, పరిశుభ్రత పాటించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జంగమ్మ, ఎంఎల్ హెచ్ పి సందీప్, హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్, ఆశా కార్యకర్త లలిత, ఉపాధ్యాయులు చంద్రిక, గోపాల్ పాల్గొన్నారు.

## బెల్లంపల్లి మున్సిపాలిటీలో హంగ్

ప్రజాపక్షం / బెల్లంపల్లి : బెల్లంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో హంగ్ పరిస్థితి ఏర్పడింది. మొత్తం 34 వార్డులకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు చెరో 14 స్థానాలను కైవసం చేసుకున్నాయి. హోరాహోరీగా సాగిన ఈ పోరులో ప్రధాన పార్టీలు సమవుజ్జీలుగా నిలవడంతో మున్సిపల్ పీఠాన్ని దక్కించుకునేందుకు స్వతంత్ర అభ్యర్థుల మద్దతు ఇప్పుడు అత్యంత కీలకంగా మారింది. ఫలితాల వివరాల ప్రకారం బిజెపి ఒక వార్డులో విజయం సాధించగా, మిగిలిన 5 స్థానాలను ఇతరులు దక్కించుకున్నారు. ఎంఐఎం ఈ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా సాధించలేకపోయింది. మెజారిటీకి కావాల్సిన స్పష్టమైన బలం ఏ పార్టీకీ లేకపోవడంతో మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారనే అంశంపైనే బెల్లంపల్లి మున్సిపాలిటీ భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఇప్పటికే ప్రధాన పార్టీల నేతలు గెలిచిన స్వతంత్రులతో సంప్రదింపులు మొదలుపెట్టినట్లు సమాచారం.

## దొరికిన ఫోన్ అప్పగింత

### అభినందించిన ఎస్ఐ అనూష



ప్రజాపక్షం/జన్నారం : దొరికిన సెల్‌ఫోన్‌ను పోలీసులకు అప్పగించి బాలుడు గోలి మణికంఠ తన నిజాయితీని చాటుకున్నాడు. క్రికెట్ ఆడి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో మార్గమధ్యలో ఫోన్ దొరకగా, మణికంఠ వెంటనే తన తండ్రి గోలి చైతన్య చందుకు ఆ విషయాన్ని తెలియజేశాడు. తండ్రీకొడుకులు కలిసి ఆ ఫోన్‌ను స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అనూషకు అందజేశారు. ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి ఆ నంబర్‌కు కాల్ చేయగా, ఎస్ఐ ఆయనను స్టేషన్‌కు పిలిపించి మణికంఠ చేతుల మీదుగానే సెల్‌ఫోన్‌ను అప్పగింపజేశారు. చిన్న వయసులోనే ఎటువంటి ఆశకు పోకుండా నిజాయితీగా వ్యవహరించిన బాలుడిని ఎస్ఐ ప్రత్యేకంగా అభినందించారు. మణికంఠ ప్రవర్తన తోటి విద్యార్థులకు, సమాజానికి ఆదర్శప్రాయమని ఆమె కొనియాడారు.

## బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఘన విజయం

### గెలుపు సంబరాలు చేసిన కాంగ్రెస్ శ్రేణులు



ప్రజాపక్షం/నిజాంసాగర్: శుక్రవారం వెలువడిన బిచ్కుంద మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం 12 వార్డులకు గాను 10 వార్డులు కాంగ్రెస్ విజయం సాధించగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచుకుని గెలుపు సంబరాలు చేశారు. పార్టీ శ్రేణులు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, కామారెడ్డి డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్‌ను భారీ పూల మాలతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ గెలిచిన కౌన్సిలర్ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్‌కు విజయం కట్టబెట్టిన పార్టీ శ్రేణులు, గ్రామప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ గెలుపు కొరకు అహర్నిశలు కృషిచేసిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపడమే కాకుండా ఈ గెలుపు తనపై మరింత భాధ్యతను పెంచిందన్నారు. నిరుపేద యిన 1వ వార్డు సభ్యురాలు గోనె హన్మవ్వ గెలుపు తనకు అత్యంత సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ ఫలితాలు ప్రజా ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి ప్రతీక అని కొనియాడారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో బిచ్కుంద మున్సిపల్ పరిధిలో సీసీరోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్తు, నీటితో పాటు మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## బిచ్కుంద మున్సిపాలిటీ ఫలితాలు



ప్రజాపక్షం/నిజాంసాగర్: బిచ్కుంద మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికలో ఓట్ల లెక్కింపు శుక్రవారం నిర్వహించారు. అందులో వెలువడిన ఫలితాలను అధికారులు వెల్లడించారు. వార్డుల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి. 1వ వార్డు గోనె హన్మవ్వకు 7 ఓట్లతో గెలుపొందారు. 2వ వార్డులో బాబల్‌గామ్ మారుతి 9 ఓట్లతో గెలుపొందారు. 3వ వార్డులో ధర్పల్ కార్తీక 206 ఓట్లతో గెలుపొందారు. 4వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి బొమ్మల అనిత 27 ఓట్లతో, 5వ వార్డులో కురుకుటే శ్యామల 92 ఓట్ల ఆధిక్యంతో, 6వ వార్డులో జాదవ్ నాసా నాయక్ 92 ఓట్లతో, 7వ వార్డు మహ్మద్ ముజాహిద్ 161 ఓట్లతో, 8వ వార్డులో షేక్ గులాం సందాని 51 ఓట్లతో, 9వ వార్డు దర్పల్ గంగాధర్ 70 ఓట్లతో, 10వ వార్డు మఠం మానస 24 ఓట్లతో, 11వ వార్డులో పడిగెల భాగ్యలక్ష్మీ 158 ఓట్లతో, 12వ వార్డులో సీమ షెట్కార్ 230 ఓట్ల ఆధిక్యంతో విజయం సాదించారు.

## ఆసిఫాబాద్ మున్సిపల్ పీఠానికి స్వతంత్రులే కీలకం

### చైర్ పర్సన్ పీఠంపై ఉత్కంఠ

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో నలుగురు స్వతంత్ర అభ్యర్థులు ఇప్పుడు కింగ్ మేకర్లుగా మారారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో వెలువడిన ఫలితాలు హంగ్ పరిస్థితిని తలపిస్తుండటంతో మున్సిపల్ చైర్ పర్సన్ పీఠం ఎవరికి దక్కుతుందనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. మొత్తం 20 వార్డులకు గాను బిఆర్ఎస్ 9 వార్డులను, కాంగ్రెస్ 7 వార్డులను గెలుచుకోగా మిగిలిన 4 స్థానాల్లో స్వతంత్రులు విజయం సాధించారు.ప్రస్తుత సమీకరణాల ప్రకారం బిఆర్ఎస్ పార్టీకి ఎంఎల్ఎ ఎక్స్ అఫీషియో ఓటు కలిపినా మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడానికి మరో సభ్యుని మద్దతు అవసరమవుతుంది. దీంతో గెలిచిన నలుగురు స్వతంత్ర సభ్యుల నిర్ణయంపైనే మున్సిపల్ పాలకవర్గ భవిష్యత్తు ఆధారపడి ఉంది.

# ప్రజాతీర్పును గౌరవిస్తున్నాం ఎమ్మెల్యే వేముల

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** భీమ్‌గల్ మున్సిపల్ 2వ విడత సాధారణ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేసిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ విజయం కోసం కష్టపడ్డ ప్రతి నాయకుడు, కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. గెలుపునకుపొంగి పోకుండా ఓటమికి కుంగిపోకుండాప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామన్నారు. ఓటమి చెందినప్పటికీ ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. పట్టణ అభివృద్ధి కోసం ఎప్పటికీ ప్రజలతో కలిసి పని చేస్తూ సమస్యల పరిష్కారం కోసం పార్టీ కృషి చేయటం జరుగుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల విశ్వాసం నిలబెట్టుకుని పారదర్శకంగా పని చేస్తారని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# ఫేర్వెల్ ‘డే’



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫేర్వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, వీడీసీ చైర్మన్ భోగ రామస్వామి, అసిస్టెంట్ ప్రొఫెసర్ తొంటి దేవన్నలు పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో గురువులు చెప్పిన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి లక్ష్యంతో పట్టుదల, క్రమశిక్షణతో చదవాలని, కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధిస్తే ఉన్నత ఉద్యోగాలు సాధిస్తారన్నారు. వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సాయన్న, రాజన్న, తపస్ మండల అధ్యక్షులు కిషన్‌గౌడ్, అధ్యాపకులు మధు, వెంకటేష్, శ్రీహరి, వైష్ణవి, సుమతి, స్వాతి, స్రవంతి పాల్గొన్నారు.

# మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మున్సిపల్ 2వ విడత సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ మధ్యాహ్నాం 11 గంటల వరకు సాగింది. కాంగ్రెస్ పార్టీ 1వ వార్డు ఆరేపల్లి శ్రీజ, 2వ వార్డు పర్స కుశలత, 3వ వార్డు తోట సతీష్, 6వ వార్డు బోదిరే నాగమణి, 7వ వార్డు అంజుమ్‌అలీ, 8 సందీప్, పది సంటి లత, 11 సంగ్యానాయక్ గెలుపొందారు. బీఆర్ఎస్ నుండి 4వ వార్డు గున్నాల లక్ష్మి, 5వ వార్డు బోదిరె లావణ్య, 9వ వార్డు నీలం రవి 12వ వార్డు మల్లెల అనుపమ విజయం సాధించినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో బోని కొట్టిన కాంగ్రెస్ భీమ్‌గల్ బల్దియా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ మొత్తం 12 వార్డులకు గాను 8 వార్డుల్లో హస్తం పార్టీ గెలుపు నాలుగు వార్డులకే పరిమితమైన బీఆర్ఎస్ పార్టీ ఉనికి చాటని బీజేపీ.

# ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో హంగ్

## పుర పీఠంపై బిఆర్ఎస్ కన్ను



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ రెండో సాధారణ ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో హంగ్ ఏర్పడింది. మొత్తం 20 వార్డులకు గానూ బిఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7 స్థానాల్లో విజయం సాధించగా, నలుగురు స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. ఈ ఎన్నికల్లో బిజెపి ఖాతా తెరవలేకపోయింది. మెజారిటీకి ఒక స్థానం దూరంలో నిలిచిన బిఆర్ఎస్ పుర పీఠాన్ని దక్కించుకునేందుకు స్వతంత్ర అభ్యర్థుల మద్దతు కోరుతోంది. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఉదయం నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉత్కంఠభరితంగా సాగింది. కౌంటింగ్ కేంద్రం వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో లెక్కింపు ప్రశాంతంగా ముగిసింది. స్వతంత్ర అభ్యర్థులు వినోద్, గోవింద్, కామెది భాగ్యలక్ష్మి, కస్తూరి పుష్ప గెలుపొందడంతో వారు ఇప్పుడు కీలకంగా మారారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఇప్పటికే తమ అభ్యర్థులను క్యాంపులకు తరలించగా, స్వతంత్రులను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యాయి.

**వార్డుల వారీగా విజేతలు:** 1వినోద్(స్వతంత్ర), 2గోవింద్(స్వతంత్ర), 3మెంగ్రే ఆకాష్(బిఆర్ఎస్), 4బాలకృష్ణ(బిఆర్ఎస్), 5అనుమాండ్ల స్వప్నరాణి(కాంగ్రెస్), 6చిలివేరి వెంకటేశ్వర్లు(బిఆర్ఎస్), 7తణుకు భార్గవి(బిఆర్ఎస్), 8లోనారే తార(కాంగ్రెస్), 9సాలం బిన్ అహ్మద్(బిఆర్ఎస్), 10కామెది భాగ్యలక్ష్మి(స్వతంత్ర), 11రాపర్తి కార్తిక్(కాంగ్రెస్), 12ఆత్రం కృష్ణమ్మ(కాంగ్రెస్), 13గుండా స్నేహ(కాంగ్రెస్), 14కొండా భారతి(కాంగ్రెస్), 15అబ్దుల్లా(కాంగ్రెస్), 16దూడల లక్ష్మి(బిఆర్ఎస్), 17ఎండి అహ్మద్(బిఆర్ఎస్), 18కస్తూరి పుష్ప(స్వతంత్ర), 19నాగుబాయి(బిఆర్ఎస్), 20జెబా షేక్(బిఆర్ఎస్).

# కదిలి క్షేత్రంలో వెలసిన నందీశ్వర స్వామికి పూజలు



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలోని కదిలి గ్రామంలో లోక కళ్యాణార్థం,మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 15,2026 ఆదివారం నాడు మన కదిలి శ్రీ పురములోని ‘శ్రీ ఆశ్రమం’ నందు వెలసిన స్వయంభూ శ్రీశ్రీశ్రీ మంగళ గౌరీ సమేత నందీశ్వర స్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా శివరాత్రి వేడుకలు నిర్వహించబడుతున్నాయి.ఈ పవిత్ర దినాన స్వామి వారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని,భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా మంగళ గౌరీ సమేత నందీశ్వరుడు ఇక్కడ కొలువై ఉన్నారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

### దక్షిణ భారతదేశంలోనే ఏకైక క్షేత్రం..

ఈ పుణ్యక్షేత్రానికి ఒక విశిష్టమైన ఆధ్యాత్మిక చరిత్ర ఉంది. నందీశ్వర స్వామి ఆలయంతో పాటు ఇక్కడ కొలువై ఉన్నశ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి సమేత పాపేశ్వర స్వామి ఆలయం దక్షిణ భారతదేశంలోనే అత్యంత అరుదైన,ఏకైక ఆలయంగా ప్రసిద్ధి చెందింది.అమ్మవారు అన్నపూర్ణేశ్వరిగా,స్వామివారు పాపేశ్వరుడిగా ఇక్కడ కొలువు దీరడం భక్తులకు కైలాసాన్ని తలపిస్తుంది.సకల పాపాలను హరించే పాపేశ్వరుడిగి,అన్నం పెట్టే అన్నపూర్ణమ్మను దర్శించుకోవడం వల్ల అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం..

### ముక్తి మార్గంగా శివరాత్రి జాగరణ..

మహాశివరాత్రి పర్వదినాన కదిలి క్షేత్రంలో జరిగే ఈ వేడుకలు భక్తుల అంతరంగ శుద్ధికి మార్గంగా నిలుస్తాయని ఆలయ పెద్దలు పేర్కొన్నారు.స్వయంభూగా వెలసిన నందీశ్వర స్వామి వారి సన్నిధిలో లింగోద్భవ కాలంలో జరిగే ప్రత్యేక పూజలు అత్యంత శక్తివంతమైనవని భక్తుల నమ్మకం ఈ పవిత్ర క్షేత్రం ఆధ్యాత్మిక శక్తికి నిలయమని,ఇక్కడి ప్రశాంత వాతావరణంలో శివనామ స్మరణ చేయడం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందని భక్తులు భావిస్తారు.

### వైభవంగా ఆధ్మాత్మిక కార్యక్రమాలు..

శివరాత్రి పర్వదినాన తెల్లవారుజాము నుంచే స్వామి వారికి పంచామృత అభిషేకాలు,విశేష అర్చనలు శాస్త్రోక్తంగా జరుగుతాయి.లోక శాంతి కోసం,భక్తుల క్షేమం కోరుతూ హోమగుం డం వద్ద ప్రత్యేక యజ్ఞ కార్యక్రమం నిర్వహించబడుతుంది .రాత్రంతా భక్తులను ఆధ్మాత్మిక సాగరంలో ఓలలాడించడానికి శివనామ స్మరణ,భజన కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని సౌకర్యాలను సిద్ధం చేశారు.

### భక్తులకు విన్నపం..

ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో భక్తులందరూ తమ కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి పాల్గొని,స్వామి వారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కొరిపెల్లి వెంకట అర్జున్ రెడ్డి కోరుతున్నారు.

# కళా జాతర,ఆర్థిక సాంకేతిక అక్షరాస్యత సదస్సు



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** సారంగాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నిర్మల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో చించొలి బి గ్రామంలో కళా జాతర ప్రదర్శనతో పాటు ఆర్థిక,సాంకేతిక అక్షరాస్యత సదస్సు ఘనంగా నిర్వహించారు.గ్రామ ప్రజల్లో బ్యాంకింగ్ సేవలు,డిజిటల్ లావాదేవీలు,భద్రతా చర్యలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది.ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ శేషికాంత్ మాట్లాడుతూ.ప్రతి ఒక్కరూ డిజిటల్ లావాదేవీలు సురక్షితంగా వినియోగించుకోవాలని,యూపీఐ, ఆధార్ ఆధారిత చెల్లింపులు, మొబైల్ బ్యాంకింగ్ వంటి సౌకర్యాలను ఉపయోగించుకోవాలని సూచించారు.అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన( పీఎం జేజేబివై)ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (పీఎం ఎస్‌బివై) పథకాల్లో ప్రతి కుటుంబం నమోదు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వన్నెల సాయన్న,వి.వో అధ్యక్షుడు సుజాత,ఫీల్డ్ ఆఫీసర్ ఎం.సి నా యుడు,మహిపాల్,రవికుమార్,వి.ఏ.ఓలు లావణ్య, వినోద్ ,స్వ యం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మున్సిపల్ చైర్మన్ పీఠానికి హంగ్

## ఏ పార్టీకి పీఠం దక్కించుకునే తీర్పు ఇవ్వని ఓటర్..




**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మున్సిపాలిటీలో హంగ్ చైర్మన్ పీఠానికి సరైన తీర్పు ఇవ్వని ఓటర్లు మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులకు గాను కాంగ్రెస్ మూడు బిజెపి నాలుగు టీఆర్ఎస్ నాలుగు స్వతంత్ర ఒకటి గెలుపోందాయి.చైర్మన్ పీఠానికి కావాల్సిన సంఖ్య 7 దీనిని ఏ పార్టీ సాధించకపోవడంతో హంగ్ ఏర్పడింది.కాంగ్రెస్ పార్టీ స్వతంత్రగా గెలిచినా అభ్యర్థిని చేర్చుకోవడంతో కాంగ్రెస్కు నాలుగు సీట్లు అయ్యాయి.చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలంటే బీఆర్ఎస్,బిజెపి మద్దతు తీసుకుంటుందా,లేదా బిఆర్ఎస్,కాంగ్రెస్ కలుస్తాయా లేదంటే కాంగ్రెస్,బిజెపి కలుస్తాయా అనే ఆలోచనలో పట్టణ వాసులు చైర్మన్ పీఠం ఎవరికీ దక్కుతుందో అని ఆలోచనలో ఉన్నారు.హంగు ఏర్పడడంతో ప్రధాన పార్టీలు అయినటువంటి కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్,పార్టీలకు సరిసమానమైన ఓట్లు వేశారని,అధికారంలో ఉన్న కాంగ్రెస్ పీఠం దక్కించుకోవంటే ఆయా పార్టీ నుండి ఎవరైనా ఇద్దరు అభ్యర్థులు కాంగ్రెస్ కి వస్తే చైర్మన్ పీఠం దక్కుతుంది.ఆలా కాకుండా అధికార పార్టీకి మద్దతు తెలపకుండా బిజెపి,బిఆర్ఎస్ కలిసి చైర్మన్ పీఠం దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి.ఖానాపూర్ మున్సిపల్‌లో గెలుపొందిన అభ్యర్థులు గొర్రె తిరుమల(కాంగ్రెష్),తాళ్లపెల్లి రాజు గంగన్న(బిఆర్ఎస్),సోయబ్(బిఆర్ఎస్),షహీద బేగం(స్వతంత్ర),గుమ్ముల ఆనంద్(బిజెపి),మేస పోసాని(బిఆర్ఎస్),సోయబ్(బిఆర్ఎస్)పొలంపెల్లి రమేస్(కాంగ్రెస్),బొప్పారపు సత్యవతి(బిజెపి),అంకం మౌనిక(బిజెపి),బండిపెల్లి సింధూజ(బిజేపీ),చిన్నం సత్యనారాయణ(కాంగ్రెస్),తొడసం ఇందిరా(బిఆర్ఎస్)లు గెలుపొందరు.

# పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ బాటిల్ల పంపిణీ



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** మండలంలోని గుండంపల్లి గ్రామంలో 26 జనవరి రోజున గ్రామ సర్పంచ్ తక్కల రమణారెడ్డి,పాలకవర్గ సభ్యులు ప్లాస్టిక్ నిషేదం పై తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గ్రామానికి చెందిన కొమ్ముల నవీన్‌రెడ్డి శ్వేతా దంపతులు స్పందించి 5000 రూపాయలను,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు కలిసి మరో 5000 వేలు మొత్తం పది వేల రూపాయలతో విద్యార్థిని విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్ కొనుగోలు చేసి విద్యార్థులందరికీ శుక్రవారం రోజున పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిలారి మధుసూదన్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు,కొమ్ముల నవీన్ రెడ్డి శ్వేతా దంపతులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ఘనంగా శబరిమాత ఆలయ రెండవ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/మామడ :** మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో శబరిమాత ఆలయంలో ఆలయ రెండవ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.గురువారం సాయంత్రం నగర సంకీర్తన ఊరేగింపు చేశారు.శుక్రవారం ఉదయం పాదపూజ గురుపూజోత్సవం బ్రహ్మానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు.ఈ పూజా కార్యక్రమానికి తాడ్వాయి అదిలాబాద్,గిర్నూర్,కౌట,బాల్కొండ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చారు.సాధువులకు ఘనంగా సన్మానం చేసి,అన్నదానం చేశారు.మాజీఈ డిసిసిబి డైరెక్టర్ చిక్యాల హరీష్ రావు పూజ కార్యక్రమంలో పాల్గొని ఆలయ అభివృద్ధికి 5000 రూపాయలను విరాళంగా ఇచ్చారు.

## బోధన్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ హవా

**ప్రజాపక్షం/బోధన్:** రాష్ట్ర మున్సిపాలిటిలో ఎన్నికలలో భాగంగా బోధన్ మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన సత్తాను చాటుకుంది. పట్టణంలోని 38వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 17వార్డులను కైవసం చేసుకుంది. 12వార్డులు ఎంఐఎం, ఐదు వార్డులు బిఆర్ఎస్, మూడు వార్డులు బిజెపి, ఒక వార్డులో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. ఒకటవ వా ర్డులో లక్ష్మీ(కాంగ్రెస్), రెండో వార్డులో మీర్ గౌస్(కాంగ్రెస్), మూడో వార్డులో హర్షి అం జిమ్(ఎఐఎం), నాల్గో వార్డులో సమీనా(కాంగ్రెస్), ఐదో వార్డులో షేక్ సమీర్(ఎంఐఎం), ఆరో వార్డులో మొహమ్మద్ జహీర్(కాంగ్రెస్), ఏడవ వార్డులో ఇర్ఫానా పీర్దోస్(ఎంఐ ఎం), ఎనిమిదో వార్డులో రజియా బేగం(ఎంఐఎం), తొమ్మిదో వార్డులో దూలిపాల పాల్(కాంగ్రెస్), పదో వార్డులో ఎర్నాల పోశవ్వ(కాంగ్రెస్),11వ వార్డులో కొలిపాక రేణుక(బిజెపి),12వ వార్డులో మొహమ్మద్ అలీమోద్దీన్(ఎంఐఎం),13వ వార్డులో లంక రవి(కాంగ్రెస్),14వ వార్డులో బర్సు జ్యోతి(కాంగ్రెస్),15వ వార్డులో గుమ్మల అశోక్ రెడ్డి(బిఆర్ఎస్),16వ వార్డులో మద్దెల దివ్య(ఇండిపెండెంట్),17వ వార్డులో ఎండీ హనీఫ్(కాంగ్రెస్),18వ వార్డులో ఇలియాస్ అలీ(ఎంఐఎం),19వ వార్డులో అఫారిన్ బేగం(బిఆర్ఎస్),20వ వార్డులో అఫారిన్(కాంగ్రెస్), 21వ వార్డులో ముబీన్ అహ్మద్(బిఆర్ఎస్), 22వ వార్డులో మిద్దెల రామంరాజు(కాంగ్రెస్),23వ వార్డులో సహన సుల్తానా(కాంగ్రెస్),24వ వార్డులో లక్ష్మీ(బిఆర్ఎస్),25వ వార్డులో తూము శరత్ రెడ్డి(కాంగ్రెస్),26వ వార్డులో అంకు దామోదర్(కాంగ్రెస్),27వ వార్డులో మొహమ్మద్ అన్సర్, అహ్మద్(ఎంఐఎం),28వ వార్డులో రసీమ బేగం( ఎంఐఎం) 29వ వార్డులో రాజులదేవి పూజిత(బిజెపి),30వ వార్డు వాలిద్దీన్(ఎంఐఎం),31వ వార్డులోఉజ్మా బేగం (ఎంఐఎం),32వ వార్డులోవసీమ సుల్తానా(ఎంఐఎం),33వ వార్డులో గుంత అబ్బవ్వ(బిజెపి),34వ వార్డు లోముషీర్ బాబా(బిఆర్ఎస్),35వ వార్డులో ము పద్మ (కాంగ్రెస్),36వ వార్డులో సబా బేగం(కాంగ్రెస్), 37వ వార్డులో ఆది నారాయణ(కాంగ్రెస్), 38వ వార్డులో ఖజా కౌసర్(ఎంఐఎం)లు మున్సిపల్ కౌన్సిలర్లుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బోదన్ మున్సిపాలిటీ చైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీకి దక్కే అవకాశాలు ఉన్నప్పటికీ, ఇతర పార్టీల మద్దతు రాజకీయ వ్యవహాలు కీలకంగా మారే అవకాశం ఎక్కువగా కన్పిస్తుంది. ఎంఐఎం పార్టీ 12స్థానాల్లో గెలుపోందడంతో ఛైర్మన్ పాఠానికి ఆ పార్టీ ప్రభావం ఎక్కువగా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. వెలువడిన ఫలితాలలో గెలుపొందిన అభ్యర్థులు సంబరాలు నిర్వహించారు.

## కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన సిపి

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలోని విజయ మేరీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను జిల్లా పోలీస్ కమీషనర్ సాయి చైతన్య కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163బిఎన్ఎస్ఎస్ (గతంలో సెక్షన్ 144కింద) నిషేద ఆజ్ఞలు విధించడం జరిగిందని , దీని ప్రకారం ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమి కూడవద్దని అన్నారు. అభ్యర్థులు వారి ఎన్నికల ఏజెంట్లు కౌంటింగ్ ఏజెంట్లు, విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిని మాత్రమే అనుమతించాలని, అందరూ తప్పనిసరిగా జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ ఎన్నికల అధికారి జారీ చేసిన గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని తదితర ఆదేశాలు ఇచ్చారు.

# జాన్కంపేట్ బస్టాండ్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డా

### లోనికి వెళ్లని బస్సులు..
### పట్టించుకోని అధికారులు
### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** ప్రయాణీకుల సౌకర్యార్థం నిర్మించిన బస్టాండ్ ఇప్పుడు దారి తప్పింది. ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ ఆర్టీసీ బస్టాండ్ ప్రస్తుతం ప్రయాణీకుల కోసం కాకుండా, అక్రమార్కుల అరాచకాలకు, అక్రమ పార్కింగ్‌లకు నిలయంగా మారింది. అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ బస్టాండ్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని స్థానికులు మండిపడుతున్నారు.

### రోడ్డుపైనే ప్రయాణీకుల నిరీక్షణ..

గతంలో బస్సులు బస్టాండ్ ప్రాంగణంలోకి వచ్చి వెళ్లేవి. కానీ, ఇటీవల కాలంలో డ్రైవర్లు బస్సులను లోపలికి తీసుకెళ్లకుండా ప్రధాన రహదారిపైనే నిలిచి వేస్తున్నారు. దీని వల్ల వృద్ధులు, మహిళలు, విద్యార్థులు రోడ్డుపైనే గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుంది. బస్టాండ్ ఖాళీగా ఉండటంతో అది కాస్తా ప్రైవేట్ వాహనాల పార్కింగ్‌కు వేదికైంది.

### మద్యం ప్రియుల రెస్ట్ రూమ్...

బస్టాండ్ ఆవరణలో ఆటోలను ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేయడమే కాకుండా, కొందరు మద్యం ప్రియులు అక్కడే బాహాటంగా మద్యం సేవిస్తున్నారు. తాజాగా ఓ వ్యక్తి తన ఆటోను బస్టాండ్‌లో పార్క్ చేసి, మద్యం సేవించి అందులోనే నిద్రిస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. పట్టపగలే ఇలాంటి ఘటనలు జరుగుతుండటంతో స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

### అధికారుల పర్యవేక్షణ కరువు..

గతంలో ఇక్కడ ఒక ఆర్టీసీ ఉద్యోగి ఉండి బస్సులు లోపలికి వచ్చేలా పర్యవేక్షించేవారు. కానీ ఇప్పుడు ఆ పర్యవేక్షణ పూర్తిగా కరువైంది. సిబ్బంది లేకపోవడమే అక్రమార్కులకు వరంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### స్థానికుల డిమాండ్....

ఆర్టీసీ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బస్టాండ్ ఆవరణలో తిరిగి సిబ్బందిని నియమించి ప్రయాణీకులకు భద్రత కల్పించాలని, అక్రమ పార్కింగ్‌లను, మద్యం సేవించే వారిని కట్టడి చేయాలని, ప్రతి బస్సు విధిగా బస్టాండ్ లోపలికి వచ్చేలా చూడాలని, అలాగే జాన్కంపేట్ బస్టాండ్‌ను ప్రక్షాళన చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. లేనిపక్షంలో బస్టాండ్ ఉండి కూడా ప్రయోజనం లేదని, అసాంఘిక కార్యకలాపాలు మరింత పెరిగే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# విధులు ముగించుకొని వస్తూ అనంత లోకాలకు..

### కాలువలో పడి సెక్యూరిటీ గార్డ్ మృతి



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా రెంజల్ గ్రామంలో విషాదం నెలకొంది. విధి నిర్వహణ ముగించుకొని ఇంటికి వస్తున్న ఓ యువకుడు ప్రమాదవశాత్తు కాలువలో పడి ప్రాణాలు కోల్పోయాడు. ఈ హృదయ విదారక ఘటన ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. రెంజల్ గ్రామానికి చెందిన గాండ్ల సతీష్(30) నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తున్నాడు. గురువారం రాత్రి తన విధులను ముగించుకొని సతీష్, మరోక వ్యక్తితో కలిసి బైక్‌పై ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో జాన్కంపేట్ శివారులోని నిజాంసాగర్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ వద్దకు చేరుకోగానే, బైక్ నియంత్రణ తప్పి ఒక్కసారిగా కాలువలోకి దూసుకెళ్లింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై ఎడపల్లి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, సతీష్‌ను కాలువ నుంచి బయటకు తీసి చికిత్స నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే సతీష్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న యువకుడు ఇలా అకాల మరణం చెందడంతో రెంజల్ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. సతీష్ మృతి వార్త తెలిసిన కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఎడపల్లి పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

### విద్యాశాఖ ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ఆత్మ విశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని వరంగల్ విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకులు సత్యనారాయణ రెడ్డి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం ఆయన నిజామాబాద్ జిల్లాలోని పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, అలాగే రెంజల్ మండలంలోని తాడ్ బిలోలి జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన ఆయన, పరీక్షల సమయంలో పాటించాల్సిన మెళకువలను వివరించారు. పరీక్షలంటే భయం వదిలేసి, ప్రణాళికబద్ధంగా చదవాలని, ఒత్తిడితో ఉండకూడదని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి అర్థమయ్యే రీతిలో సిద్ధం చేసి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం జాన్కంపేట్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రభుదత్వం నిర్ణయించిన మెను ప్రకారం ప్రతిరోజు రుచి కరమైన, పోషక విలువలు కలిగిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని నిర్వహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధి కొరకు కృషి చేస్తా

**ప్రజాపక్షం/బోధన్:** మున్సిపల్ ఎన్నికలలో బోధన్ పట్టణ శక్కర్ నగర్, నర్సాపూర్ నాలుగో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సమీనా మన్నన్ గెలుపొందారు. ఈ సందర్భంగా తన కాంగ్రెస్ పార్టీ గుర్తు చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## నిజామాబాద్ మునిసిపల్‌లో బిజెపికి బ్రహ్మారథం

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ మునిసిపల్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి 28 స్తానాలతో మొదటి స్తానంలో ఉంది. జాతీయ కాంగ్రెస్ పార్టీకి 19 స్తానాలు, దానికి రెండవ స్థానంలో ఏఐఎంఐఎం 12 స్థానాలకు మూడో స్తానంలో భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీకి ఒక్కస్థానం దక్కింది. అత్యధిక స్థానాలు సాధించిన భారతీయ జనతా పార్టీకి మునిసిపల్‌ఛైర్మన్‌పదవి దక్కే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీంతో నగరంలో భారతీయ జనతా పార్టీ శ్రేణులు భారత్ మాతాకీ జై అన్న నినాదాలతో నిజామాబాద్ పాలిటెక్నిక్ కళాశాల చుట్టు పక్కల పరిసర ప్రాంతాలు మారుమోగాయి.

## పారిశుద్ధ్య పనులు

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలోని 14వ వార్డులో శుక్రవారం జెసిబితో మురికి కాలువ కందకాన్ని సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్, ఉపసర్పంచ్ కొత్తపల్లి అశోక్ పారిశుధ్య పనులను చేయించారు. తమ వార్డులో మురికినీరు పారుదల కోసం కాలనీవాసులు సర్పంచ్ దృష్టికి తీసుకరాగా తక్షణమే స్పందించిన సర్పంచ్ జెసిబి సాయంతో కందకాన్ని తీయించి మురికి కాలువ నీటిపారుదలకు పనులను దగ్గరుండి చేయించి మాట్లాడారు. నిధులు రాగానే డ్రైనేజీ నిర్మించి సమస్యను పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిడి అక్షయ్, కాలనీవాసులు వేముల పవన్, సాయన్న పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి.. ముస్తాబవుతున్న శివాలయాలు

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలో అన్ని గ్రామాలలో శివాలయాలు మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్నాయి. రంగు రంగు దీపాలతో గ్రామాభివృద్ధి కమిటిలు అలంకరిస్తున్నాయి. అన్నదాన సత్రానికి సన్నాహాలు చేస్తున్నాయి. రేపటి నుండి యజ్ఞాలు పూజలు నిర్వహిస్తున్నారు. నందిపేట్ మండలంలో కేదారేశ్వర ఆశ్రమంలో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలలో బాగంగా పూజలు జరిగాయి. 108 యజ్ఞం వేదికలలో 108 జంటలు పూజలు నిర్వహించారు. ప్రతిరోజు ప్రవచనాలు శివరాత్రి పర్వదినం వరకు జరుగుతాయని కేదారనంద స్వామి తెలిపారు.

## ఆర్మూర్ మున్సిపల్ కాంగ్రెస్ కైవసం

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వార్డులో పటాకులు పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు. మున్సిపాలిటీలో 36 వార్డు స్థానాలుండగా 19 కౌన్సిల్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా బీజేపీ 8 స్థానాల్లో బీఆర్ఎస్ 5 స్థానాల్లో ఎంఐఎం ఒక స్థానాన్ని కైవసం చేసుకోగా స్వతంత్ర అభ్యర్థులు ముగ్గురు గెలిచారు. చైర్మన్ పీఠాన్ని ఆశించిన హేమహేమీలు ఓడిపోవటం ఆర్మూర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఆర్మూర్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా తిరుమల సుమన్‌కే ఎక్కువగా అవకాశాలున్నట్లు తెలిసింది.

## మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన ఆలయాలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో గల శివాలయాలు అందంగా ముస్తాబయ్యాయి. ఎడపల్లిలో ఆదేశ లింగం ఆలయం, కుర్నాపల్లిలో ఉమామహేశ్వర ఆలయం, జాన్కంపేట్ గ్రామంలోని స్వయంభూ శివాలయం, గ్రామ శివారులోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద గల ఉప శివాలయం, ఠాణాకలాన్ గ్రామ శివారులో గల ఆలయంతో పాటు వడ్డేపల్లి గ్రామ శివారులో గల శివాలయాలు శివరాత్రికి భక్తులతో కిటకిటలాడనున్నాయి. శివరాత్రి మరుసటి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ కొనసాగిన ఓట్ల లెక్కింపు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మున్సిపల్ ఎన్నికలలో కీలకమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగింది. జిల్లాలోని నగరపాలక సంస్థతో పాటు ఆర్మూర్, బోధన్, భీమ్‌గల్ మున్సిపాలిటీల పరిధిలో పోలైన ఓట్లను సంబంధిత కౌంటింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ శుక్రవారం లెక్కింపు జరిపారు. మున్సిపల్ కార్పోరేషన్ కౌంటింగ్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కొనసాగగా బోధన్ మున్సిపల్ కౌంటింగ్ విజయ మేరీ హైస్కూల్‌లో ఆర్మూర్ మున్సిపల్ ఓట్ల లెక్కింపు ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, భీమ్‌గల్ మున్సిపలిటీ ఓట్లను భీమ్‌గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోకొనసాగింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర త్రిపాఠి నేతృత్వంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, సబ్‌కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ఎన్నికల అబ్జర్వర్ సత్యనారాయణరెడ్డి, నగరపాలక సంస్థ కమీషనర్ దిలీప్ కుమార్ ఇతర జిల్లా అధికారులు కౌంటింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరిపారు. ఉదయ 7 గంటల నుండే కౌంటింగ్ కోసం సన్నాహాలు చేపట్టారు. ఎన్నికల పరిశీలకులు, అబ్జర్వర్లు వారి ఏజెంట్ల సమక్షంలో కలెక్టర్ నేతృత్వంలో కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించి ఆ జాబితా ప్రకారంగా సిబ్బందిని ఆయా వద్ద ఓట్ల లెక్కింపు బాధ్యతలు కేటాయించారు.